స్కెచ్

# క్షుభిత

రోజూ—

దమయంతి అనుకుంటుంది;

"నేనూ—నా జీవితం!—

ఏమిటో.....?

ప్చ్! ప్చ్!!

గాలి—వెళ్ళరాలేని గదిలా ఉంది.''—అని; తనకు రోజూ కనిపించే రఘుపతిని చూస్తుంటే! తనతో అతనూ మొగపిల్లలకు పాఠలు చెబుతూంటే!

గతం స్వగతం కావటంతో—దమయంతిని కవ్విస్తుంది యవ్వనం...

రాత్రి వెన్నెల—చల్లని వాతావరణం, పూల పరిమళం—మనస్సు; అది పూచే కోర్కెల కుసుమాలు—కల్పూ; తూపుల్లాంటి చూపులు, నిరంతరం సుఖమయ జీవితంకోసం—రెచ్చగొడుతున్నాయి—ఆదర్శాల్నీ; అభిరుచుల్నీ—స్మరిస్తే;

దమయంతి విచలిత.

ఓ అందమైన భావన ఎప్పు డేర్పడినా, తన గుండె తను చీరుకుంటున్నట్లుగా ఆలోచనలు—చెలరేగుతయి.....చీకటిపై వెన్నెల రేఖల్లా—మనస్సు....ఆమెలో.

వెంటనే, దమయంతికి రఘుపతిని చూడాలనిపిస్తుంది....మల్లెమొగ్గలాంటి మనస్సు నెమ్మదిగా విచ్చుకుని పరిమళిస్తుంది.

"చూడాలి....వెళ్ళాలి...'' అని ఆరాటపడుతూనే, హఠాత్తుగా కూలబడిపోతుంది.

దమయంతికోసం క్రొత్త కోర్కెల మాల—క్రొత్త చూపుల వల—కూరుస్తే అల్లబడుతున్నాయి లోకంలో....

కాలనాథుడు దమయంతి జీవితంపట్ల సానుభూతి వహిస్తే—సుఖం ప్రాప్తమయ్యే అవకాశం కోసం అన్వేషిస్తున్నాడు....

దమయంతికి తెలీదు—"తనో గొప్ప యవ్వన పరిమళ ప్రసూనా''న్నని—

ఆమెను—పెంచే లోకానికి తెలుసు; చూస్తే, కాంక్షించే సంఘానికి తెలుసు; వంచనతో చేరదీయాలనే దౌర్భాగ్యులకు తెలుసు; తలుస్తే క్షణం క్షణం మరణించే అల్పజీవులకు తెలుసు.

పాపం దమయంతికి తెలీదు! తెలీకపోవటం దమయంతికి అలవడిన—ఎన్నో శతాబ్దపు ప్రేమో చౌకగా సమర్పించిన, సంస్కారపు కామెక........ఓ ఛీప్ టానిక్...

"నే నెవరికీ భార్యగా పనికి రాను కాబోలు''

—రఘుపతి దగ్గరికి వెళ్ళటానికి సిగ్గేసి; అతణ్ణి చూస్తే—"మిమ్మల్ని ప్రేమిస్తున్నాను.. మీ పాదదాసిగా స్వీకరించరూ నన్ను! యావజ్జీవితం మీ నీడలో—సుఖమయపూరితంగా బతుకుతాను...'' అని ప్రాధేయపూర్వకంగా, గుండెలోని కోర్కెను తెలియచేయటం చాతకాని సమయంలో; ఆశల జ్యోత్స్న పంకిలంలో తన్నుకులాడుతూన్న తరుణంలో తలుస్తుంటుంది—లోపల్లోపల...

"నే నెవర్నీ ఆకర్షించుకోలేకపోతున్నాను....''

—చీకటి పరిచే దట్టమైన నీడక్రింద కుట్రలు చేస్తే; ఆలోచనలు పురిటినొప్పులు పడుతూంటయి..

"నాలో అందం లేదు, స్వర్గ సుఖాన్ని అందిచ్చే వలపు మెలకువలు తెలీవు; హృదయాన్ని గుచ్చెత్తి దోచే, మందహాసపు మరీచికానందోహం లేదు......ఎందుకు నాకీ వయసు వసంతం?''

—దమయంతి తిట్టుకుంటూంటుంది.

ఒక్కో వెన్నెల రాత్రి—ఆమెకు; జీవితం పట్ల అసహ్య మేర్పడుతుంది—రఘుపతి తనకు ఎదురొచ్చి; తనలో అందాన్ని పొగుడుతూ, కవిత్వాన్ని చెప్పకపోయేసరికి—తెలుగు మేష్టరై కూడా! తను, ఎంతో అందంగా చూసినా, రఘుపతి ఎందుకని తనను ఆకర్షింపచేసుకోడు... నవ్వడేం? పల్కరించినా పెదవి కదల్చడేం? మరీ అంత ప్రవరాఖ్యుడైతే ఎలా? ప్చ్!! 'వనిత తనంతదా వలచి వచ్చిన చుల్కనగాదె ఏరికిన్'—అని, నేను బెట్టు చూపుతో; కాస్త జాగ్రత్తలో ఉంటే; అతను కూడా అంతకంటే బెట్టుగా; పట్టుగా; బిగించు క్కూచోవాలా? కాస్త సాహసించకూడదా?

నే కాదంటేగా చిన్న బుచ్చుకుని; రంగం నుంచి నిష్క్రమించటం! అతనికోసం, నావైపు ఉన్న దారులన్నీ తెరిచే ఉంచాను ఆహ్వానిస్తే..... కానీ, అతనే నన్ను రానీకుండా తన దారులన్నీ మూసుక్కూచున్నాడు—

వయస్సూ—విరాళీ; తెలీకుండా విజృంభిస్తున్నాయి......గడప దాటాలని, నడిరేయి కాంక్షలు—పడిగాపుల్తో— ప్రేటేగుతున్నాయి...సంఘం అంతలో చీకట్లో నక్కి; పొంచి., చూస్తే—చెడిపోతావు—అని బుద్ధి చెప్తే—తనను చెడగొట్టే మార్గాన్ని చూపుతుంది—చీకట్లో చీలికలు చేస్తే......

దమయంతి శూన్యాన్నాక్రమిస్తున్న భయంలా—ఆ భయంలో కలగుండుపడే ఆలోచనలా—ఆ ఆలోచనలో ఉక్కిరి బిక్కిరిఅయిపోయే భావనలా—ఆ భావనలో సుళ్ళు తిరిగే ఒక్క బలహీనమైన మాటలా—అయిపోతుంది; రోజు రోజు ప్రతి రోజూ, రఘుపతిని చూస్తున్నప్పుడూ, అతన్ని తన భర్తగా ఎంచుకునే అదృష్టం లేకపోయిందే అని అనుకున్నప్పుడూ!

పాపం! దమయంతికి ఇంకా పెళ్ళి కాకపోవటం; అనుభవాలు జ్ఞప్తి కొచ్చి విధించే శిక్షనుంచి విముక్తి పొందటం; చాతగాని లక్షణాల్లో ఒకటి.

దమయంతి టీచరమ్మగా పనిచేసే స్కూలుకు ఎదురుగా రచయితల సంఘం బోర్డ్ ఒకటి ఉంది—

ప్రతి రోజూ కొందరు రచయితలు, ఆ సంఘ కార్యాలయంలో చేరి, కిటకీలగుండా—

'రాఘవ'

## వేదనలో మాధుర్యం

చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ

వాడి రాలిన పూల చెలియల  
వేడి నిట్టూర్పులను చూచి  
ఏల కన్నుల నీరు నింపెదు?  
నేల రాలక ఎల్లకాలము  
నిలచియుండే పూల బాలలు  
జాలువార్చునె తీయ తేనెల  
జాలి గుండెల మధుకరీ!

చల్లగాలికి కరిగి నీరౌ  
నల్లనీ మేఘాల చూచి  
యుల్లమెందుకు తల్లడిల్లును?

కరగిపోవక ఎల్లకాలం  
కదలనీ మేఘాల చూచి  
ఉప్పొంగి నాట్యం  
చేయగలవా ?  
బేల హృదయపు బర్హిణీ!

ధరణి నొకపరి కౌగలించి  
తరలిపోయే వసంత శోభను  
తలచి తలచి తాప  
మెందుకు ?

తరలిపోవక ఎల్లకాలం  
నిలచిపోయిన వసంతమ్మును  
అన్ని ఋతువుల కన్న  
మిన్నగ  
ఎన్నగలవా ? కోకిలా !

మ్యాలు ఆవరణలో అప్పుడప్పుడూ ఏదో పని మీద అటూ—ఇటూ తిరిగే దమయంతిని చూస్తూ ఊహాగానాలు చేస్తూంటారు:ఒక్కోసారి బజార్లో కనిపించినప్పుడూనూ!...

ఆ ఊరు రచయితల సంఘానికి, మహా

## క్షుభిత

జనానికి మరదలి పిల్లలా—కథా నాయిక—దమయంతి!

రచయితకు కథలో—'పాదధూళి తేవ తేవకూ నెత్తిమీద చల్లుకుంటూ; మేలి ముసుగును చాటు చేసుకుని, ఓ తలుపుచాటుగా నిల్చుండి మాట్లాడే పరమ పతివ్రతగా చిత్రించాలని' అభిప్రాయం; దమయంతిని—




ఓ అప్సరసలా కనిపించే '—వ్రూ' బొమ్మనూ, '—కర్' రేఖల లేఁబాయవు కొమ్మనూ, మరో మైనారిటీ దాటని రచయిత వాదన—దమయంతి తరఫున వాస్తవమైన వకాల్తా పుచ్చుకుని....

దమయంతి—'ఎఁమాల్డా'—అని, చీకటిని ప్రేమిస్తో, వెన్నెల్ని హర్షిస్తో, వెలుగును దుమ్మెత్తిపోసే ఓ భావుకుని ఆలాపన.....

"అసలు దమయంతి ఇవేమీ కాదు...ఎలా పోల్చడానికీ వీల్లేదు—ఆమె మాట్లాడని మల్లె మొగ్గ, మంచుకు తడిసే చెంగల్వ, వెన్నెలకు తీయగా విచ్చుకునే కలువ, వెలుగుక వింత సోయగా లీనుతూ మెరిసే ఇంద్రధనుస్సు, ప్రపంచానికి అర్థంకాని సౌందర్యాన్ని నింపుకుని మథనపడే......ఏమిటో?.... నిర్వచించలేం"—అంటాడు, ఆమెను గూర్చి ఏమీ వ్రాయటం చేతగాక, ఏదో ప్రాద్ధామని తపించే మరో—ఒక—ఊహాశాలి....

నిజంగా దమయంతి ఏమిటి?

ప్రతి హృదయాన్నీ కరిగించే వ్యక్తి!

అమాయకత్వం అహర్నిశమూ ఆమెను ఆలింగనం చేసుకొంటోంది.

వివాహం—అనుభవం—మాతృత్వం ఆమెకు పరాకాష్ఠ అని, రఘుపతిని భర్తగా తల్చుకున్నప్పుడల్లా జీవితం రోజా నేర్పే పాఠం.

ఆమెకు ఎవ్వరినీ ప్రేమించటం వీలుపడటం లేదు. ముఖ్యంగా రఘుపతిని మరీనూ!

ఆమెలో భయం, అనుమానం—తనపట్ల తనకే ఎక్కువవుతూంటే, ఆమెకు తెలీకుండా అంతా ఆమెను ప్రేమిస్తో, వరిస్తున్నారు, కవులై, గాయకులై—ఏమీ కాకుండానూ!

ఆమెకు—పరవశిస్తో 'సంసారి'—ననిపించుకోవాలని ఉంది.

ఆమెను కసితో—'రూపాజీవ'ను చేయాలనుకుంటోంది లోకం...

ఆమె జీవితాన్ని ఉద్ధరించే భవిష్యత్, ఎప్పటికప్పుడు అల్లంత దూరంలోనే ఉంటూ—ఉవ్విళ్లూరిస్తోంది.

ఆమె హృదయం రోజా కోర్కెల పూలు పూయిస్తోంది.

ఆమె చూపులు, కళ్లల్లోని కాంతులకు మెరుగు పెడ్తున్నాయి...

ఎవరూ, దమయంతిని, ఆమె కోరుకున్నట్లు—ఎదురొచ్చి కోరుకోవటం లేదు.

ఎవరూ, దమయంతి ఊహించినట్లొచ్చి—"నీవే నా ఆరాధ్య దైవానివి, హృదయేశ్వరివి, సర్వమూనూ!" అనటంలేదు.

లోకం దమయంతిని మాటల్తో రెచ్చగొడ్తోంది.

సంఘం—ఆమెను చూపుల్తో, నవ్వుల్తో, బంగారువలల్ని పరుస్తోంది—కోరుతో...

దమయంతికి ఇవేమీ అక్కర్లేదు.

'తన హృదయాన్నీ, అది తలిచే వలపు భావనల్నీ, అదికోరే యువ్వన శోభామయ శీలుణ్ణీ'—తనకు అర్థమైన జీవితాన్ని సుఖవంతమయ్యేట్టు చేయగల్గిన శక్తివంతుడూ కావాలని వుంది—దమయంతికి....సర్వదా.

ఎలా?

దమయంతికి ఈ కోర్కె—ఈ ముచ్చటా తీరేది.

కన్నవారు, దమయంతి శ్రేయస్సు అభిలషించకుండానే మరణించారు.

పరిచయస్థులు చేరదీసి పెంచారు.

ఆమె ఎదిగాక, పువ్వులాగైన తరువాత—ఎవరికి వారు మూగనోము పట్టారు.

ఏం కావాలి? దమయంతి జీవితం?

లోకం—సంఘం కుట్రలు చేస్తో, దమయంతిని వీధిలోకి లాగాలని కాపు వేస్తోంది కనిపించకుండా కూర్చొని.

ఆమెకు, తన జీవితంపట్ల ఏ నిర్ణయమూ గట్టిపడటములేదు. ఏ ఊహపట్లా నమ్మకమూ కలగటంలేదు. ఏ భావనకూ తన్మయత్వం పొందటం చేతకావటం లేదు. తనంటే తనకే భయం తప్ప.

వెన్నెల, దమయంతిని వివశురాల్ని చేస్తోంది; చల్లదనంలోంచి మత్తుతీసి చల్లి....

చీకటి; దమయంతిని భలితురాల్ని చేస్తోంది—భయంలోంచి మోసం—మంత్రంతో కాటు వేస్తో....

వర్షం, ఆమె కన్నీటితో పులకిస్తో, శ్రావణమాసమని భ్రమపడి జోరు సాగింది.

దమయంతి జీవితానికి నిష్కృతి ఏమిటో ఎవ్వరికీ పాలుపోవటం లేదు.

దమయంతి—'నా జీవిత భాగస్వామిని'అంటూ ఎవ్వరూ అభిమానించటం లేదు.

చూస్తారు...

చూస్తానే నవ్వుతో ప్రేమిస్తారు....

పాతిక సంవత్సరాల యువ్వనాన్ని పంతులమ్మ జీవితంలో గడుపుతోంది.

రోజా కన్పిస్తుంటుంది— గొడుగుతో, ఆమె.

దమయంతి, ముద్ద బంతిలా ఒళ్ళు చేస్తోందే గానీ, ముచ్చటగా బ్రతకటం లేదు.

దమయంతి, ఆలోచనాపరులకు గొప్ప సబ్జెక్ట్!

ఆమెకు ఆమె వియుక్తాలోచని....దమయంతి ఒంటరిదై పోతోంది.

మానవ జీవితానికి ఒంటరితనం శత్రువు లాంటిది.

పెద్ద శిక్ష కూడా!

దమయంతి ఆ ఒంటరితనపు శత్రువు విధించిన శిక్షను అనుభవిస్తోంది!

ఏమిటో దమయంతి!!

పాపం!

ఆమె జీవితం! ప్చ్!!

★


## సినిమా పాటలు

మీరు సినికారులుగారిచే, నెలకు మంచిపరుమానం పొందవలెనన్న చో నేడే మాకు వ్రాయండి ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.

**BOMBAY FILM SERVICE**
**(W.A.P.) Phagwara (N.R.)**

వస్సా-అరుతోటాల విరగని పిస్టల్ రిజిస్టర్డు



ఈ పిస్టల్ డ్రామాలకు, సినిమాలకు, అడవుల్లో నివసించేవారికి, దొంగలను భయపెట్టటానికి చాల వుపయోగకరం. స్వరక్షణకు బాగా పనికివస్తుంది. విరిగిపోతే ఉచితంగా మరమ్మతు చేస్తాం. దీని శబ్దం నిజమైన పిస్టల్ శబ్దంవలె వుంటుంది. ఇది మా వద్దనే దొరుకుతుంది. 9½" పొడవు, 4½" వెడల్పు రు. 20/-; 6" ×4" రు. 16/-; 25 తోటాలు ఉచితం.

అదనంగా 100 తోటాలు రు. 8/- తోలువంచి రు. 15/-. పోస్టేజి, ప్యాకింగు ఉచితం.

**VASSA WATCH CO.,**
**162 (AP) Bhuleshwar, BOMBAY - 2.**

**ఆటోమటిక్ 50షాట్స్ పిస్టల్**



(లైసెన్సు అవసరం లేదు)

అమెరికన్ మోడల్—50 తోటాల రిపీటెడ్ డయల్—పెద్ద ధ్వని, రవ్వలులేచి దొంగలను భయపెట్టును. డ్రామాలకు శ్రేష్ఠమైనది. ధర రు. 10—8, పోస్టేజి రు.2—8, 25 తో ాలు ఉచితం. తోలుసంచి రు.3 —అదనపుతోటాలు: డజన్ రు. 1/—ఎలెక్ట్రిక్ అండ్ రేడియోగైడ్—117 చిత్రములతో—రేడియో రిపేరింగు, వైరింగ్, ఎలెక్ట్రికల్ మెకానిజం నేర్చుకోండి. ధర రు.5/—పోస్టేజి రు. 1/—.

జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

**ILFA Products (AW)**
**Rafatganj, Aligarh (U.P.)**